ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 24.12.2024 సమయం 1810 గంటలు

ముఖ్యాంశాలు

1. క్రిమినల్ న్యాయవ్యవస్థ - ICJS 2.0 పరిధిలోని క్రిమినల్ చట్టాలను సంపూర్ణంగా అమలు చేయాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధికారులకు సూచించారు.
2. తెలంగాణలో వచ్చే నాలుగు సంవత్సరాలలో 20 లక్షల ఇండ్లను నిర్మిస్తున్నట్లు హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు.
3. రానున్న పరీక్షలను, పూర్తి కాని సిలబస్ ను దృష్టిలో వుంచుకొని KGBV టీచర్లు సమ్మెను విరమించాలని బి.సి. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.
4. జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి "జాగో గ్రాహక్ జాగో, జాగృతి యాప్లు, జాగృతి డాష్ బోర్డును" డిజిటల్ గా ప్రారంభించారు.

SHAH NCRB

జాతీయ క్రైమ్ రిపోర్ట్స్ బ్యూరో – NCRB పరిధిలోని మూడు కొత్త చట్టాలపై ఢిల్లీలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షత వహించారు. కొత్త చట్టాలను సంపూర్ణంగా అమలు చేయాలని ఆయన NCRB కి ఈ సందర్భంగా సూచించారు. బాధితులకు లబ్ది చేకూర్చే విధంగా అన్ని రకాల క్రిమినల్ కేసులకు సంబంధించి రిజిస్ట్రేషన్ మొదలుకొని, పరిష్కారం అయ్యే వరకు ముందస్తుగానే అలర్ట్ లు జారీ చేయాలని హోంమంత్రి చెప్పారు. ఇ-సాక్ష్య, న్యాయశ్రుతి, ఇ-సైన్, ఇ-సమన్స్ వంటి మొబైల్ అప్లికేషన్లను అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో వినియోగించాలని ఆయన తెలిపారు.

NSD

హౌసింగ్

తెలంగాణలో వచ్చే నాలుగు సంవత్సరాలలో 20 లక్షల ఇండ్లను నిర్మిస్తున్నట్లు రెవెన్యూ, హౌసింగ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో గృహనిర్మాణాలకు సంబంధించి ఈరోజు ఆయన హైదరాబాద్ లోని హౌసింగ్ కార్పోరేషన్ కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... రేషన్‌కార్డులతో సంబంధం లేకుండా సొంత స్థలం ఉన్నవారికి తొలుత ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పర్యవేక్షించేందుకుగాను రాష్ట్రంలోని 33 జిల్లాలకు 33 మంది ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ స్థాయి కలిగిన ప్రాజెక్ట్ డైరెక్టర్లను నియమించినట్టు తెలిపారు. ఏటా నాలుగున్నర లక్షల చొప్పున అత్యంత నిరుపేదలకు ఇండ్లు నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. జనవరి మొదటి వారంలో ఇందిరమ్మ ఇండ్లకోసం వచ్చిన 80 లక్షల దరఖాస్తుల పరిశీలన పూర్తవుతుందని తెలిపారు. అనంతరం లబ్దిదారుల ఎంపిక పూర్తిచేసి సంక్రాంతి నాటికి ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

పి.ఎన్

KGBV

రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈరోజు కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం- చిగురుమామిడి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడి టీచర్ల సమ్మె కారణంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల్లో సగం మంది సమ్మెలో పాల్గొంటున్నప్పటికీ, తరగతులు సజావుగా జరిగేలా చూడాలని, విధుల్లో వున్న ఉపాధ్యాయులకు ఆయన సూచించారు. రానున్న పరీక్షలను, పూర్తి కాని సిలబస్ ను దృష్టిలో వుంచుకొని KGBV టీచర్లు సమ్మెను విరమించాలని ఆయన విజ్నప్తి చేశారు. ప్రభుత్వం వారి సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తుందని, వెంటనే విధుల్లోకి రావాలని మంత్రి కోరారు.

PTC KMN

VP

ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ రెండు రోజుల పర్యటనకై రేపు తెలంగాణకి రానున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన మెదక్ జిల్లాలో పర్యటిస్తారని ఉపరాష్ట్రపతి సెక్రటేరియట్ వర్గాలు తెలిపాయి. మెదక్ జిల్లా తునికిలోని ICAR లో  జరిగే సేంద్రీయ రైతుల సదస్సుకు ధన్కడ్ ముఖ్య అతిథిగా హారజరవుతారు. అక్కడ సేంద్రియ విధానంలో సాగు చేస్తున్న రైతులతో ముఖాముఖిలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మతో పాటు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పాల్గొంటారు.

PN

JPC-ONOE

ఒకే దేశం - ఒకే ఎన్నికకు సంబంధించిన బిల్లుల పరిశీలనకు ఏర్పాటైన సంయుక్త పార్లమెంటరీ కమిటీ తొలి సమావేశం వచ్చే నెల 8వ తేదీన జరుగుతుంది. 39 మంది సభ్యుల కమిటీలో 27 మంది లోక్ సభ సభ్యులు, 12 మంది రాజ్యసభ సభ్యులు ఉన్నారు. తదుపరి పార్లమెంట్ సమావేశాల చివరి వారంలో మొదటి రోజున ఈ సంయుక్త పార్లమెంటరీ కమిటీ తన నివేదికను సభకు సమర్పిస్తుంది. 2024 - 12వ రాజ్యాంగ సవరణ బిల్లు, 2024 కేంద్ర ప్రాదేశిక ప్రాంతాల

చట్టాల సవరణ బిల్లుగా పిలిచే ఈ ఎన్నికల బిల్లులపైన సంయుక్త పార్లమెంటరీ కమిటీ పరిశీలన జరుపుతోంది.

NSD

Atal Bihari Vajpayee

మాజీ ప్రధానమంత్రి, భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి శత జయంతి వేడుకలు Atal Bihari Vajpayee Foundation ఆధ్వర్యంలో హైదరాబాద్ లో ఘనంగా జరిగాయి. 2017లో స్థాపించిన ఏబీవీ ఫౌండేషన్ - వాజ్ పేయి స్ఫూర్తితో వివిధ రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని బిజెపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఎస్.ప్రకాష్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ నగరంలోని ప్రభుత్వ పాఠశాలల్లో స్వచ్ఛబడి కార్యక్రమం, సుమారు 20 వేల మంది మహిళల కోసం టైలరింగ్, ఎంబ్రాయిడరీ, బ్యూటీషియన్ కోర్సుల నిర్వహణ, హెల్దీ బేబీ షో పేరుతో చిన్న పిల్లల కోసం సుమారు 7500 న్యూట్రిషియన్ కిట్స్ పంపిణీ - తదితర కార్యక్రమాలను ఏబీవీ ఫౌండేషన్ చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంతరి కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు సుద్ధాంశు త్రివేది, మహారాష్ట్ర మాజీ గవర్నర్ విద్యాసాగర్ పాల్గొన్నారు. ఈ ఏ.బి.వి ఫౌండేషన్ ను కిషన్ రెడ్డితో పాటు, సుకుమార్ ప్రారంభించారు. అంతకుముందు పార్టీ ఆఫీసులో అటల్ బిహారి చిత్ర ప్రదర్శన ప్రారంభించారు.

ఎస్.డి.పి

ALLU ARJUN

హైదరాబాదులోని చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ లో నటుడు అల్లు అర్జున్ ను ఈ రోజు మూడున్నర గంటల పాటు ప్రశ్నించారు. ఈ ఉదయం 11 గంటల సమయంలో పోలీస్ స్టేషన్ కి చేరుకున్న అల్లు అర్జున్ ను సంధ్య థియేటర్లో తొక్కిసలాటకు దారి తీసిన వివిధ సంఘటనల గురించి అనేక ప్రశ్నలు అడిగినట్లు తెలుస్తోంది. పుష్ప టు ప్రీమియర్ షో సమయంలో సంధ్యా థియేటర్లో జరిగిన తొక్కిసలాటలో 35 సంవత్సరాల రేవతి మరణించగా, ఆమె కుమారుడు తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. అల్లు అర్జున్ తన

న్యాయవాదులతో పాటు పోలీస్ స్టేషన్ కి చేరుకున్నారు. అల్లు అర్జున్ తండ్రి అల్లు అరవింద్, మామగారు చంద్రశేఖర్ రెడ్డి ఆయన వెంట ఉన్నారు.

MIDDAY

ARUNA

సంధ్యా థియేటర్ తొక్కిసలాట సంఘటనను రాజకీయం చేయడం ఇకనైనా మానుకోవాలని భారతీయ జనతా పార్టీ ఎంపీ, డీ.కే. అరుణ డిమాండ్ చేశారు. తొక్కిసలాటలో గాయపడ్డ తొమ్మిది సంవత్సరాల శ్రీతేజ్ చికిత్స పొందుతున్న కిమ్స్ ఆసుపత్రిని ఆమె సందర్శించి పరామర్శించారు. రాష్ట్ర ప్రభుత్వంతో పాటు, చలనచిత్ర పరిశ్రమ కూడా బాధిత కుటుంబానికి అన్ని విధాలా మద్దతు అందించాలని ఆమె డిమాండ్ చేశారు.

PN

CONSUMER DAY

జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి వినియోగదారులకు మేలు చేసే జాగో గ్రాహక్ జాగో, జాగృతి యాప్లు, జాగృతి డాష్ బోర్డును డిజిటల్ గా ప్రారంభించారు. వినియోగదారుల హక్కులను పరిరక్షించేందుకు, వారికి సాధికారత కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రహ్లాద్ జోషి తెలిపారు. వినియోగదారులు ఆన్లైన్ లో లావాదేవీలు జరిపే సమయంలో అపాయకర URL లు ఎదుర్కొన్నప్పుడు ఈ యాప్లు అప్రమత్తం చేస్తాయి.

NSD

HC

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజ్ కు జరిగిన నష్టం గురించిన కేసులో మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు, మాజీ మంత్రి హరీష్ రావుకు దిగువ కోర్టు ఇచ్చిన నోటీసులను హైకోర్టు ఈరోజు నిలుపు చేసింది. భారత రాష్ట్ర సమితి నాయకులు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ పై స్పందించిన హైకోర్టు ఈమేరకు ఉత్తర్వులు  జారీ చేసింది. దిగువ కోర్టు ఆదేశాలకు కారణమైన రివిజన్ పిటిషన్ దాఖలు చేసిన నాగవెల్లి రాజలింగమూర్తికి కోర్టు నోటీసులు జారీ చేసింది. ఆగస్టులో భూపాలపల్లి లోని ప్రిన్సిపల్ సెషన్స్ కోర్ట్ బీఆర్ఎస్

అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు, మాజీ మంత్రి హరీష్ రావు, మరో ఆరుగురికి ఈ కేసుకు సంబంధించి నోటీసులు జారీ చేసింది.

DESK

AMIT SHAH PROTESTS:

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని ఉద్దేశిస్తూ పార్లమెంట్ సమావేశాలలో చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ తెలిపారు. అమిత్ షా వెంటనే తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. AICC పిలుపు మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్ సమ్మాన్ మార్చ్ కార్యక్రమం నిర్వహించారు.  తెలంగాణ రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి కూడా అమిత్ షా వ్యాఖ్యలను ఖండించారు. కేంద్ర మంత్రి వ్యాఖ్యలను నిరసిస్తూ ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు.

పిటిసి రాజన్న సిరిసిల్ల

CYBERABAD

2024 లో సైబరాబాద్ పరిధిలో నేరాలు అత్యధికంగా 64 శాతం మేర పెరిగాయి. గత ఏడాది 22 వేల 859 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది 37 వేల 689 కేసులు రిజిష్టర్ అయ్యాయి. సైబరాబాద్ లో జరిగిన మొత్తం నేరాల్లో సైబర్ నేరాలు 23 శాతంగా వున్నాయి. పోలీసులు ఉచిత ఎఫ్.ఐ.ఆర్ నమోదు ప్రక్రియను అవలంభించడం వల్ల కేసుల సంఖ్య పెరిగిందని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి తెలిపారు. సైబరాబాద్ పరిధిలోని రోడ్డు ప్రమాదాలు 5 శాతం మేర తగ్గాయి. మొత్తం 805 రోడ్డు ప్రమాదాలు జరగ్గా, 842 మంది మరణించారు. మరణించిన వారిలో ద్విచక్ర వాహనాలు నడిపేవారు 465 మంది కాగా, 261 మంది పాదచారులు.

PN

**<u>MALANNA:</u>** Congress MLC Teenmar Malanna yesterday lodged a complaint against ‘Pushpa-2’ actor Allu Arju and director B. Sukumar with the Medipally

police, regarding a scene in the film. Mallanna, in his complaint, mentioned a scene in which a noose is thrown into a swimming pool with a picture of a police officer and claimed that demeaned the police force. Mallanna demanded action against director B. Sukumar, actor Allu Arjun, and the film's producers. DESK6

**CYBERABAD:** The crime in Cyberabad registered an abnormal increase of 64 per cent in 2024. The police registered 37689 cases this year compared to 22859 cases last year. The cyber crime accounted to 23 percent of total crime in Cyberabad. Cyberabad Commissioner of Police Avinash Mohanty said that the police adopted a "free registration of FIR approach and hence an increase in the number of cases.The road accidents in Cyberabad came down by nearly 5 percent. A total of 842 people died in 805 road accidents this year. The highest deaths were of bikers – 465 followed by 261 pedestrians deaths. PN 8

**VP:** Vice President Jagdeep Dhankhar will embark on a two-day visit to Telangana tomorrow. During his visit, Dhankhar will visit Medak the Vice President's Secretariat said today. The Vice President will preside over the Natural and Organic Farmers' Summit at the Indian Council of Agricultural Research in Tuniki, Medak, as the chief guest, it said. He will interact with the farmers there. Governor Jishnu Dev Varma and Union Minister Kishan Reddy will be attending the programme. PN 7

**CONSUMER DAY:** On the occasion of National Consumer Day, Union Consumer Affairs Minister Pralhad Joshi today virtually launched several initiatives aimed at identifying dark patterns on e-commerce platforms and empowering the consumers. Joshi launched Jago Grahak Jago app, Jagriti app and the Jagriti Dashboard to protect consumers and identify dark patterns on e-commerce platforms. The 'Jago Grahak Jago app will provide essential e-commerce information about all URLs during a consumer's online activities, alerting them if any URL may be unsafe and requiring

caution. In his message, Joshi reaffirmed the government's commitment to protecting and empowering the rights of the consumer. NSD 9

**JPC-ONOE:** The first meeting of the Joint Parliamentary Committee (JPC) on two bills related to One Nation One Election will be held on 8th of next month. The 39 member committee has 27 Members from Lok Sabha and 12 Members from the Rajya Sabha. The Committee will submit its report to the House by the first day of the last week of the next Parliament session. The Bills are officially named as the Constitution (One Hundred and Twenty-Ninth Amendment) Bill, 2024 and Union Territories Laws (Amendment) Bill, 2024. NSD 7

**ALLU ARJUN:** After over three and half hours of questioning, Tollywood actor Allu Arjun left the Chikkadpally police station in Hyderabad today. Allu Arjun who reached the police station at 11.05 am reportedly faced a volley of questions on incidents that led to stampede during screening of 'Pusha 2: The Rule' movie at Sandhya Theatre and death of 35-year-old woman Revathi, leaving her son critical injured. The actor, who was accompanied by his legal team, left the police station in the afternoon. Earlier in the day, the actor arrived amidst heavy media attention. The actor was accompanied by his father Allu Arvind and father-in-law Chandrashekar Reddy.Meanwhile, the surrounding areas has been heavily fortified with heavy police deployment at the police station. MIDDAY 10

**ARUNA:** BJP MP D.K. Aruna has called for an end to the politicisation of the Sandhya Theatre incident. The BJP leader visited KIMS Hospital where 9 year old Sri Tej was admitted. She expressed her sorrow over the tragedy and enquired the condition of the boy. Aruna emphasised that both the film industry and the State government should provide support to the affected family. PN 5

**HC:** In a relief to former Chief Minister Chandrasekhar Rao and former Minister Harish Rao, the High Court today suspended the notices issued by a lower court in a case related to the damages caused to the Medigadda barrage, a part

of Kaleshwaram Project. The High Court passed the orders on a quash petition filed by Bharat Rashtra Samithi (BRS) leaders. The court ordered notices to Nagavelli Rajalingamurthy, on whose revision petition the lower court had ordered notices. In August, the Principal Sessions Court, Bhupalpally had issued notices to BRS president and former CM Chandrasekhar Rao, ex-minister Harish Rao, and six others. DESK 9

**KGBV:** State transport and BC welfare minister Ponnam Prabhakar visited the KGBV (Kasturba Gandhi Balika Vidyalaya) school in Chigurumamidi Mandal center of Husnabad constituency in Karimnagar district today. During the visit, Prabhakar interacted with students to understand the issues they are facing due to the teachers strike. He instructed teachers who were still on duty to ensure that all classes were conducted smoothly despite half of the teachers participating in the strike. Considering the upcoming exams and the incomplete syllabus, the minister appealed to the KGBV teachers to call off their strike. He assured the government would address their issues and urged them to resume their duties. PTC/KMN 9

**KTR:** Bharat Rashtra Samithi (BRS) working president KT Rama Rao today slammed the State government over paddy procurement and accused the Congress of abandoning farmers. He censured the Telangana government for failing to purchase paddy effectively, leaving farmers with unsold produce despite producing over 1.5 crore tonnes during the Vaanakalam season. In a post on X, the former IT minister said only 46 lakh metric tonnes were purchased, far short of expectations, after denying to procurement of coarse variety and imposing numerous conditions for purchasing fine variety paddy. X 8

**SHAH- NCRB:** Union Home Minister Amit Shah today chaired a review meeting on the implementation of three new criminal laws with the National Crime Records Bureau (NCRB) in New Delhi. During the meeting, Shah asked the NCRB to facilitate the complete implementation of new criminal laws in the Inter-operable Criminal Justice System (ICJS) 2.0. The Home Minister also said that alerts should be generated for all criminal cases at predefined stages and timelines right from

registration to disposal of the case to benefit victims and complainants. He emphasized on use of applications like eSakshya, Nyaya Shruti, eSign, and eSummons in every State and Union Territory. NSD 9

**PM:** Prime Minister Narendra Modi today participated in a pre-budget consultation with eminent economists at NITI Aayog in New Delhi. Union Finance Minister Nirmala Sitharaman, NITI Aayog CEO BVR Subhramanyam and other senior officers participated in the meeting. The Pre-Budget consultations for Union Budget 2025-26 started on 6th of this month. Mrs Sitharaman had held consultations with finance Ministers of various states, farmer associations, economists and MSMEs. The Union Finance Minister is likely to present the Budget for 2025-26 in the Lok Sabha on coming 1st February. NSD 8

**RALLY:** The ruling Congress party across the State today organised a rally in Hyderabad demanding Union Home Minister Amit Shah's removal from the Union Cabinet for his alleged derogatory remarks on Bharat Ratna Dr B.R. Ambedkar. The rally led by Pradesh Congress Committee (TPCC) President Mahesh Kumar Goud was taken out from Ambedkar statue at Tank Bund to Hyderabad district Collectorate in Abids. The Congress leaders condemned the remarks made by Amit Shah . A large number of Congress workers participated in the rally.PN 7

**FAKE:** A message claiming discounts on pending traffic challans has been circulating on social media prompting the Hyderabad police to clarify that it is fake. The message falsely advertised an 80 percent discount for two-wheelers and a 60 percent discount for four wheelers. The Hyderabad police clarified on its social media platform X that the message on discounts is fake and urged citizens not to believe or spread such misinformation without verification. PN 6

**HEADLINES**

1. Union home Minister asks NCRB officials to facilitate complete implementation of new criminal laws in the Inter-operable Criminal Justice System (ICJS) 2.0.
2. BC welfare Minister Ponnam prabhakar appeals to striking KGBV teachers to call off the strike considering upcoming exams and incomplete syllabus.
3. On the occasion of National Consumer Day, Union Consumer Affairs Minister Pralhad Joshi virtually launches several initiatives aimed at identifying dark patterns on e-commerce platforms and empowering the consumers.
4. Vice President Jagdeep Dhankhar will embark on a two-day visit to Telangana tomorrow

**ORDER**

SHAH NCRB – KGBV – CONSUMER DAY – PM – JPC ONOE -

**BREAK**

ALLU ARJUN – ARUNA – VP – RALLY - CYBERABAD –FAKE — HC – KTR - MALANNA - OTHER ITEMS IF ANY